ఘనంగా పీఎం మోదీ జన్మదిన వేడుకలు







ఓటర్ డాటా మ్యాపింగ్‌పై శిక్షణ

AKSHARA TODAY

అక్షర టుడే

TOWARDS... TRUTH, TRUST, TREND

www.aksharatoday.in

## ఎస్‌జీఎఫ్ జట్టుకు గురుకుల విద్యార్థుల ఎంపిక

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్ అండర్-14, 17 జట్ల కోసం ఎంపికలు నిర్వహించారు. ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం మండల పీఈటీల ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ తెలిపారు. వీరు ఎల్లారెడ్డి మండల జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. త్వరలో గాంధారిలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీలో వీరు పాల్గొంటారన్నారు. ఎంపికైన క్రీడాకారులను పీఈటీ జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు బాలరాజ్, ప్రవీణ్, మంజూర్ ఖాన్ తదితరులు అభినందించారు.

17-9-2025 NIZAMABAD / KAMAREDDY PAGES - 2



నిజామాబాద్‌లో జెండాకు వందనం చేస్తున్న సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి





నిజామాబాద్, కామారెడ్డిలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


కామారెడ్డిలో జెండాకు వందనం చేస్తున్న వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి


నిజామాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థిని


నిజామాబాద్‌లో ప్రసంగిస్తున్న వేంనరేందర్‌రెడ్డి


కామారెడ్డిలో ప్రసంగిస్తున్న కోదండ రెడ్డి



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

■ నిజామాబాద్, కామారెడ్డి కలెక్టరేట్‌లలో వేడుకలు ■ ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు ■ హాజరైన ప్రముఖులు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి కలెక్టరేట్‌లలో వేడుకలు జరిపారు. నిజామాబాద్‌లో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కామారెడ్డిలో తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ముఖ్య అతిథులు ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. అలాగే స్కాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

– అక్షరటుడే, నిజామాబాద్/కామారెడ్డి


బోర్గాం(పి) పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న సీఎం సలహాదారు, ఎమ్మెల్యే


నృత్యం చేస్తున్న విద్యార్థినులు


నిజామాబాద్ కలెక్టరేట్‌లో డ్యాన్సు చేస్తున్న విద్యార్థినులు


సీపీ ఆఫీస్‌లో జెండా ఎగురవేస్తున్న కమిషనర్

## ఎస్సారెస్పీకి భారీగా వరద..

**అక్షరటుడే, మెండోరా :** శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కు ఎగువ నుంచి భారీగా వరద కొనసాగుతోంది. దీంతో అధికారులు 37 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. రాష్ట్రంలో, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో గోదావరికి భారీగా వరద వస్తోంది. దీంతో ఎస్సారెస్పీలోకి 1.90 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. కాగా.. అధికారులు 37 గేట్లు ఎత్తి 2,58,705 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రాజెక్ట్ ఎస్కేప్ గేట్ల ద్వారా 4 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. వరద కాలువకు 6,735, కాకతీయ కాలువకు 4 వేలు, సరస్వతి కాలువకు 800, లక్ష్మి కాలువకు 200 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 (80.5 టీఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1088.1 (70.14 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉంది. గేట్లు, కాల్వల ద్వారా మొత్తం 2,75,372 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది.

## పోలీసు శాఖ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి




**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** రాష్ట్ర ప్రభుత్వం నుంచి పోలీస్ శాఖకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరయ్యేలా చూడాలని జిల్లా పోలీస్ శాఖ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షకీల్ పాషా మాట్లాడుతూ.. ఎస్ఎల్ఎస్, అడిషనల్ ఎస్ఎల్ఎస్‌లు, జీపీఎఫ్‌లు, 2018 పీఆర్సీ బకాయిలు, 2023 టీఏలు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని విడుదల చేయాలని కోరారు. 2018 పీఆర్సీ బకాయిలు మాత్రం రాష్ట్రంలో ప్రతి శాఖకు అందజేశారని పోలీస్‌శాఖకు మాత్రం రాలేదన్నారు. ఈ ఏడాదిలో విద్యాసంవత్సరం ప్రారంభమై చాలా రోజులైనా ఫీజులు కట్టడంలో పోలీసు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు పెద్ద పండుగైన దసరా ముందైనా పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని వారు కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రుల నెట్‌వర్క్ అసోసియేషన్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 28 ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో ఉన్నాయి. ఆయా ఆస్పత్రుల్లో బుధవారం నుంచి ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు అందడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- అక్షరటుడే, కామారెడ్డి




# నిలిచిన ఆరోగ్యశ్రీ సేవలు

▶ ఉమ్మడి జిల్లాలో 28 ఆస్పత్రుల్లో చికిత్సలు బంద్ ▶ బిల్లులు రాకపోవడంతో యాజమాన్యాల నిర్ణయం ▶ ఇబ్బందులు పడుతున్న రోగులు

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఉమ్మడి జిల్లాలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో అమలవుతోంది. ఆయా ఆస్పత్రుల్లో ఉన్న విభాగాల ఆధారంగా వాటి పరిధిలో ఉండే సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో 25 ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతుండగా.. కామారెడ్డి జిల్లాలో శ్రీ మెడికేర్, లైఫ్ హాస్పిటల్, మ్యాట్రిక్స్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్నాయి. అయితే బిల్లుల విడుదలలో జాప్యం నేపథ్యంలో రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ఆయా హాస్పిటల్స్‌లో సేవలను నిలిపివేశారు.

### బిల్లులు రాక ఇబ్బందులు

ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద వివిధ రకాల వైద్య సేవలను అందిస్తున్నారు. వాటి కోసం ప్రత్యేకంగా వార్డులు కేటాయించి, ప్రత్యేక మిషనరీస్ కూడా ఏర్పాటు చేశారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, న్యూరాలజీ, ఆర్థో లాంటి ముఖ్యమైన విభాగాల్లో వందలాది మంది రోగులు ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్నారు. అయితే ఆయా చికిత్సలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు రావడం లేదు. రూ. కోట్లలో బకాయిలు పేరుకుపోయాయి. నిజామాబాద్ జిల్లాలో 25 ఆస్పత్రులకు దాదాపుగా రూ. 21 కోట్లు, కామారెడ్డి జిల్లాలోని ఆస్పత్రులకు దాదాపు రూ. 3 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

దీంతో ఆస్పత్రుల నిర్వాహణ భారంగా మారిందని యాజమాన్యాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడానికి సేవలు నిలిపివేశాయి.

### డయాలసిస్ రోగులకు మినహాయింపు

ఉమ్మడి జిల్లాల్లోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద సేవలన్నీ నిలిచిపోయాయి. అయితే కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ ప్రతిరోజూ డయాలసిస్ చేసుకునే వారికి మాత్రం మినహాయింపు ఇచ్చారు.

### పెరగనున్న రద్దీ

ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు సేవలు అందకపోవడంతో ప్రభుత్వ ఆస్పత్రులకు రద్దీ పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం స్పందించి ఆస్పత్రుల యాజమాన్యాలతో చర్చలు చేపట్టి సేవలు ప్రారంభించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## ఓటర్ డాటా మ్యాపింగ్‌పై శిక్షణ ఇవ్వాలి

**అక్షరటుడే, బోధన్:** బీఎల్‌వోలకు ఓటర్ల డాటా మ్యాపింగ్ పై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో తెలిపారు. ఈ మేరకు బుధవారం నియోజకవర్గంలోని తహశీల్దార్లతో తన కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. నియంత్రణ పట్టిక, ఓటర్ల డేటా మ్యాపింగ్ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్లకు పలు సూచనలు చేశారు. వారి సంబంధిత మండలాల్లోని బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే బీఎల్‌వోలకు ఓటర్ల డేటా మ్యాపింగ్‌కు సంబంధించిన విధానాలపై మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించారు. అదనంగా ఆయన పోలింగ్ స్టేషన్ల వారీగా 2002 ఓటర్ల స్థిర నివేదికలను కూడా సమీక్షించి చర్చించారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

**అక్షరటుడే, ఇందూరు:** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా సర్కిల్ 1, డివిజన్ 43లో హెచ్‌పీఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛతా ర్యాలీ అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై వివరించారు. తడి, పొడి చెత్త నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, అన్ని సర్కిళ్ల శానిటరీ జవాన్లు, ఎంఐఎస్ ఆపరేటర్, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో పలువురు కార్యకర్తలు చేరుతున్నారని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ఆధ్వర్యంలో డోంగ్లి మండలం మోగ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింతగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు.


జుక్కల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..


నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం..


బాల్కొండ కిసాన్ నగర్‌లో..


నగరంలోని టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో..


నగరంలోని మెడికల్ కళాశాలలో..


కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో..

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గురువారం ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన వేడుక జరిపారు. అలాగే బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. కాగా.. వివిధ పార్టీల ఆధ్వర్యంలో విలీన దినం జరిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నిజాం పాలన నుంచి విముక్తి పొందడానికి పోరాడిన అమర వీరుల త్యాగాలను వివరించారు. –అక్షరటుడే, నెట్‌వర్క్


ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో..


పోతంగల్ తహశీల్దార్ కార్యాలయంలో..


ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం..


బాల్కొండ పాఠశాలలో..


హైదరాబాద్‌లోని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్యాలయంలో..


మోపాల్ మండలంలో..


బాన్సువాడ బీఆర్ఎస్ కార్యాలయంలో..


ఎల్లారెడ్డిలో..


బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో..


బాన్సువాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో..


ఆర్మూర్‌లోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..


మోపాల్ మండలంలో..

## బైక్, డీసీఎం ఢీ.. ఒకరి పరిస్థితి విషమం

**అక్షరటుడే, బాన్సువాడ:** బైక్‌ను డీసీఎం ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడ్డ ఘటన నస్రుల్లాబాద్‌లోని నిజాంసాగర్ కాలువ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన సాకలి సాయిలు, కుమ్మరి విఠల్ కలిసి వ్యవసాయ పనుల నిమిత్తం ఎరువులు తెచ్చుకునేందుకు బోధన్ వైపు బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో నస్రుల్లాబాద్ మండలం నిజాంసాగర్ కాలువ వద్ద బైక్‌ను డీసీఎం ఢీకొట్టింది. దీంతో వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమచికిత్స అందించారు. కుమ్మరి విఠల్ స్వల్పగాయాలతో బయటపడగా.. సాకలి సాయిలు కుడిచేయి పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. దీంతో క్షతగాత్రుడిని అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ ప్రసాద్, పైలట్ శ్రీకాంత్ నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## ఎస్సారెస్పీలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**అక్షరటుడే, బాల్కొండ:** శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా పరిధిలో ప్రాజెక్టులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు సంఘట నా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వయస్సు 55 ఏళ్ల వరకు ఉంటుందని తెలిపారు. సోన్ పరిధిలో ఘటన జరగడంతో వివరాల నిమిత్తం సోన్ పోలీసులను సంప్రదించాలని బాల్కొండ పోలీసులు పేర్కొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరి దుర్మరణం

**అక్షరటుడే, ఆర్మూర్:** మాక్లూర్ మండలంలోని దుర్గానగర్ తండా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్వేద గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తి తన కొడుకు, కోడలు చింటు, పూజను తీసుకొని బుధవారం ఉదయం ఒక బైక్‌పై నిజామాబాద్‌కు బయలు దేరారు. మార్గమధ్యంలో దుర్గానగర్ వద్ద బైక్ అదుపుతప్పి ముగ్గురు కిందపడ్డారు. దీంతో మామ నారాయణకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. కోడలు పూజకు తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. కొడుకు చింటు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.

## విద్యుత్‌షాక్‌తో ఇద్దరు..

**అక్షరటుడే, కమ్మర్‌పల్లి:** చేపలవేటకు వెళ్లిన ఇద్దరు విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఈ విషాదకర ఘటన కమ్మర్‌పల్లిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు కొండపల్లి లక్ష్మణ్, సిత్తరి నర్సింలు కమ్మర్‌పల్లి జాతీయ రహదారి పక్కన కుంటలో చేపల వేటకు వెళ్లారు. అయితే అక్కడ వారిద్దరికి విద్యుత్‌షాక్ కొట్టింది. దీంతో వారిరువురు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మెండోరాలో చోరీ

**అక్షరటుడే, మెండోరా:** మండల కేంద్రంలో బుధవారం ఓ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా నివసించే మేర రామకృష్ణ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. సుమారు 6 తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.30,000 నగదును ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.


కామారెడ్డిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



పోతంగల్ మండల కేంద్రంలో..


బీర్కూర్ మండల కేంద్రంలో..


ఇందల్వాయి మండలం గన్నారంలో రక్తదాన శిబిరం..


కోటగిరిలో స్వీట్ల పంపిణీ..

## ఘనంగా పీఎం మోదీ జన్మదిన వేడుకలు

దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఉమ్మడిజిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయా ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి స్వయంగా రక్తదానం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. – అక్షరటుడే, నెట్‌వర్క్


చాక్‌పీస్‌పై మోదీ ఆకృతి చెక్కిన బాన్సువాడ మండలం పోచారం తండాకు చెందిన శ్రీచంద్


కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో..


ఆర్మూర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న కార్యకర్తలు


బోధన్‌లో రక్తదానం చేస్తున్న నాయకులు